నీటి పారుదల, భూసార రక్షణలకు దేశవ్యాపితంగా చైనాలో ఉద్యమం

వ్యవసాయానికి యంత్ర సామగ్రి సహాయం

చిన్న చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించాలనే ఉద్యమం దేశవ్యాపితంగా పెంపొందిన ఫలితంగా సుమారు 10 లక్షల హెక్టార్ల భూమికి నీటి పారుదల సౌకర్యాలు కల్పించబడుతూ ఉన్నాయి. (హెక్టార్ అంటే రెండెకరాల 47 సెంట్లకు సమానం) ఈ విషయాన్ని 1957 డిసెంబర్ 28 వ తేదీన చెన్ చెంగ్ జెన్ (చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యుడూ, గ్రామీణ కార్యకలాపాలశాఖ ఉపమంత్రి) తెలియజేశారు.

రెండున్నర నెలలలో పుగాశే 16 రాష్ట్రాలలో మొత్తం 22 లక్షల 60 వేల హెక్టార్ల భూమికి నీటి పారుదల సౌకర్యాలు కల్పించబడ్డాయి. వసంతకాలంలో నిత్తనాలు చల్లేముందు మూడు నాల్గు నెలలలో 60 లక్షల హెక్టార్ల భూమికి నీటిపారుదల సౌకర్యాలు లభించుతుందని చెన్ చెంగ్-జెన్ అంచనా వేశారు.

రోజూ ఆరుగంటల ముప్పదిలక్షల మంది ప్రజలు నీటినిలువ పథకాలలో—అంటే నీటిపారుదల, మురుగు నీటి కాలువల మొదలైనవాటితో సహా—పనిచేస్తున్నారు. ఇలా పనిచేసేవారు రైతులు మాత్రమేగాక ప్రజానీకమంతా సైన్యం, విద్యార్థులు, వేతనభృతి పనివారు కూడా వున్నారు.

నీటి పారుదల విషయమై సాగే ప్రజా ఉద్యమం దేశమంతటా అల్లుకున్నదనీ చెన్ అన్నారు. గతేడాదికన్నా పెద్ద ఎత్తున అత్యంత ఉత్సాహంగా, అతి త్వరగా ఈ ఉద్యమం కొనసాగడం ఈ సంవత్సరం దాని ప్రత్యేకత.

నీటిపారుదలకు యంత్ర సహాయం

నీటిపారుదల, మురుగు కాల్వలకు గాను 1958 లో నీరుతోడటానికి అవసరమయే పంపులు వగైరా సామగ్రితోబాటు పూర్తిపెట్టు 40 వేలను చైనా యంత్రనిర్మాణ పరిశ్రమ సమకూరుస్తున్నారు. నీటిమొత్తం శక్తి 5 లక్షల అశ్వశక్తి (హార్స్‌పవర్) వుంటుంది.

నీటిపారుదలకు అవసరమైన సామగ్రి, వ్యవసాయ యంత్రాలకు సంబంధించిన జాతీయ మహాసభ డిసెంబర్ 16 నుండి పెకింగ్‌లో ప్రారంభమై 14 రోజులపాటు జరిగింది. ఈ సభ పరస్పరానుభవాలనుకూడా చర్చించాం. ఈ సభలోనే పైన చెప్పిన అంచనా ప్రకటించబడింది.

పంపులు వగైరా యంత్రసామగ్రిని సప్లయిచేసిన ఫలితంగా 10 లక్షల హెక్టార్లభూమికి యంత్రసహాయం లభించుతుంది.

ఇపుడు నీటిపారుదల, మురుగుకాలవలకు ఉపయోగించే యంత్రాల అశ్వశక్తికి ఇది ఐదు రెట్లగుతుంది. 1949 గ్రామీణ ప్రాంతాలలో 97 వేల అశ్వశక్తికల పంపింగ్-కిట్టింగ్ యంత్ర సామగ్రి మాత్రమే వుంది. 1958 లో వ్యవసాయానికి సప్లయి చేసే యంత్రాలలో ఎక్కువ బొగ్గు గ్యాస్ యంత్రాలే. ఇవి నీటి ఆవిరి యంత్రాలకన్నా చౌక, శ్రేష్ఠం అని వాడుకలో రుజువయ్యాయి. ప్రస్తుతం చైనాలో ఉన్న పరిస్థితులకు బొగ్గు గ్యాస్ యంత్రాలు ఉపయోగకరమైనందున వాటికి ప్రాధాన్యం యిస్తారు. అయితే, డీజిల్ ఇంజన్లు, ఆవిరిఇంజిన్లు, విద్యుచ్ఛక్తితో నడిచే ఇంజిన్లుకూడా తయారుచేస్తారు.

యంత్ర సాయంతో నీటిపారుదల, మురుగు కాలవల సౌకర్యాలు కల్పించేందుకు లక్షమంది ఆపరేటర్లను చేర్చుకొని తర్ఫీదు ఇవ్వడానికి మహాసభ నిర్ణయించింది. వీరు ముఖ్యంగా సైన్యం నుండి విడుదలైన సైనికులు, జానియర్ మధ్యతరగతి గ్రాడ్యుయేట్లు, గ్రామీణ ప్రాంతాలలో పనిచేయడానికి వెళ్ళే ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందీ అయివుంటారు.

వచ్చేసంవత్సరం వసంతకాలంలో నాట్లుతోసిన తర్వాత పరిస్థితులు అనుకూలంగా ఉంటే, ఇదివరలో పెట్టుకొన్న లక్ష్యాలను మించి కొత్తలక్ష్యాలను నిర్ణయించి పనిచేయాలని మహాసభ కోరింది.

పంపులు, బావులు మొదలైన వాటిద్వారా సాగు అయ్యే భూమి ఇపుడు 3 కోట్ల 46 లక్షల హెక్టార్లకు పెరిగింది. అంటే 1952 కన్న ఇది మూడింటం రెండువంతులు హెచ్చు అన్నమాట.

ట్రాక్టర్లను, లారీలను, వ్యవసాయ యంత్రాలను, పనిముట్లను బాగా ఉపయోగించుకోవడం ద్వారా వ్యవసాయ యంత్ర భాండాగారాలు, రిపేరుషాపులు విరివిగా స్థాపించాలని కూడా మహాసభ నిర్ణయించింది. కొత్తరకం వ్యవసాయసామగ్రి, వ్యవసాయ పనిముట్లలో 38 కొత్తరకాలను ప్రయోగార్థం నిర్మించాలని కూడా మహాసభ తీర్మానించింది. వ్యవసాయాభివృద్ధికై చేసిన 12 ఏండ్ల చిత్తుపథకం ననుసరించి, దేశంలోని వివిధ ప్రాంతాలలోని ప్రకృతి, ఆర్థిక పరిస్థితులను గురించి, వ్యవసాయానికి తగిన యంత్ర సహాయం లభింప చేయాలని కూడా మహాసభ తీర్మానించింది.

నీటినిలవ, భూసారరక్షణ కార్యకలాపాలు

చైనా నదులపై తీరభాగాలలో నీటినష్టం, భూసారం క్షీణించిపోవడం అరికట్టాలి. సుమారు 4 లక్షల చదరపు కిలోమీటర్ల భూభాగంపై నష్టాలను, 1958 లో ప్రారంభమయే రెండవ పంచవర్ష ప్రణాళికలో నిర్మించే ప్రాజెక్టులద్వారా అరికట్టాలి.

పెకింగ్‌లో ఈవిషయమై జాతీయ మహాసభ జరిగింది. డిసెంబర్ 21 న ముగిసిన ఆ సభలో పై విషయాన్ని వెల్లడించారు.

ఈ సభలో ఉపన్యసించుతూ ఉపాధ్యక్షుడు చూటే ఇలా అన్నారు. "నీటి నిలవ, భూసార రక్షణ, బ్రహ్మాండమైన జాతీయ కర్తవ్యం" ఈ రంగంలో పనికొనసాగించడానికి మరింత పెద్ద ప్రయత్నాలు కొనసాగించాలనికూడా చూటే అన్నారు.

"నీటి నిలవ, భూసారరక్షణలకు వ్యవసాయం, అడవులు, పశుపోషణ, రవాణాలు, శాస్త్రవిజ్ఞానం మొదలైన వాటితో సంబంధించివుంది. ఈ రంగాలకు సంబంధించిన అన్ని శాఖలలో సన్నిహిత సమన్వయం అవసరం." అని కూడా చూటే అన్నారు. వ్యవసాయ శాస్త్రజ్ఞులు, నీటినిలవ ప్రవీణులు, ప్రజల దైనందిన అనుభవ సంపదను అధ్యయనంచేసి, క్రోడీకరించి ప్రజలకర్తవ్యాన్ని పూర్తిచేసేందుకు సహాయపడాలి.

చైనా కమ్యూనిస్టుపార్టీ, ప్రభుత్వ నాయకత్వాన ప్రజల తీవ్ర కృషి ఫలితంగా లక్షా తొంభై వేల చదరపు కిలోమీటర్ల భూమిపైన నీటి నష్టం, భూసార నష్టం అరికట్టబడిందని చూటే అన్నారు. ఈ విజయాల మూలంగా ప్రజల ఆత్మవిశ్వాసం హెచ్చింది ఈ రంగంలో భవిష్యత్ కార్యక్రమానికి ఎన్నో అనుభవాలను సమకూర్చింది

దేశంలో చాలాభాగంలో ఇంకా భూసారం హరించిపోతూనే వుందని చూటే అన్నారు ఇటీవలి వర్షాలను బట్టి 15 లక్షల చదరపు కిలోమీటర్ల పర్వతప్రాంతం — అంటే చైనా ఆరవవంతుభూమిలో భూసారం హరించుకుపోతూంది. దానివల్ల ఏటేటా భూమి పదును తగ్గిపోయి, నీటిని పీల్చుకొనే శక్తి కూడా తగ్గిపోయి పంటలు తగ్గిపోతున్నాయి. ఇందులోలాగానే పరదలూ, కరువులూ సంభవించుచూనాయి. లక్షలకు లక్షలాది హెక్టార్లభూమి ప్రతిసంవత్సరం పరదలకూ కరువులకూ గురిఅవుతూంది. దానికి ప్రధాన కారణం భూసార హీనతయేనని చూటే అన్నారు.

నీటి నిలవ, భూసారరక్షణ కార్యాలు పూర్తి అయిన తర్వాతనే పెద్ద డాములు, ఇతర నీటి నిలువగల ప్రాజెక్టులూ నిజంగా ఉపయోగకరమౌతాయి. లేకపోతే అవి లేమ ప్రాంతాలుగా మారతాయి.

నీటినిలవ, భూసార రక్షణ కార్యకలాపాల్లో కేంద్రీకరించి ప్రజలు పని చేయడంమీద ఆధారపడాలని చూటే అన్నారు. పని జరగాలంటే అదొక్కటే మార్గం అని ఆయన అన్నారు. తమ ప్రయోజనాలకు సంబంధించిన విషయమే గనుక, ప్రజలు ఈ విషయంలో పనిచేయడానికి సిద్ధంగానే వున్నారు. ఇందుకు ఉదాహరణగా ఇటీవల ప్రజలు నీటిపారుదల, అడవుల పెంపకంలో బ్రహ్మాండంగా సాగించిన కృషిని చూటే పేర్కొన్నారు.

మున్ముందు నీటి నిలవ, భూసార రక్షణపని యెల్లోనది పెరక భూములలో కేంద్రీకరించాలనీ, అక్కడ కనిపెట్టారు. ఇది పెకింగ్‌లో పత్రికల వారి దృష్టికి వచ్చి "పీపుల్స్ డెయిలీ" ఈపద్ధతిని వివరించుతూ ఒక బొమ్మగీసి, ఆ పద్ధతిని వివరించింది. విస్తృతంగా ఈ పద్ధతిని అమలు జరపాలని కోరింది.

షెన్సీ రాష్ట్రంలోని 44 లక్షల హెక్టార్ల భూమిలో నాల్గింట మూడు వంతులలో కొండ చరియల భాగం ఎక్కువ. అక్కడ నీరు తక్కువ. అందుచే నీటిపారుదల సౌకర్యాలు శూన్యం. మిగిలిన నాల్గవ వంతు భూమి సైదాలాలు వుంది. అక్కడ నీరు పుష్కలంగా లభించుతుంది. అందుచేతరాష్ట్రంలో చలికాలంలోను, వసంతకాలంలోను కొండ ప్రాంతాలకు ఎక్కువ క్లిష్టమైన పద్ధతులు అవలంబించకుండానే నీరును మోసుకువెళ్ళే పద్ధతులపై కేంద్రీకరించుతున్నారు.

రైతులు కొండప్రాంతాలకు నీరు మళ్ళించిన పద్ధతులిని: దగ్గరున్న నదినుండి కాలవ తవ్వడం, కొండకు సారంగంత్రవ్వి కొండమీదుగా పీపాలను చదును చేసిన పొలాలకు సరిగ్గా క్రిందికి కాలువను తీసుకురావడం. అక్కడకొండలో నిటారుగా బావి త్రవ్వడం. ఆ బావి నుండి నీటి బొక్కెన్ల చక్రం ద్వారా పైపొలాల్లోకి నీరు తోడడం ఇంకా పైకిపోవలసివస్తే, ఇదేపద్ధతిలో మరొక చోట మరో బావిని త్రవ్వి ఇలాగే నీరు తీసుకుపోతారు. నీటిమట్టానికి 30 మీటర్లపైదాకా "మెట్లు" "మెట్లు"గా ఇలా నీరు తీసుకుపోబడింది. ఈ విధంగా సంప్రదాయమైన సులభ పద్ధతులను రైతులు అవలంబించారు.

220 హెక్టార్ల మరొక భూమికి నీరు పారుదల సౌకర్యం ఇలాంటి "మెట్లపరస" పద్ధతి ద్వారా యూఫెంగ్ కియాంగ్‌లో కల్పించబడింది. 4400 మనుష్యుల పనిశక్తితో 17 రోజులలో అనేక వ్యవసాయ సహకార సంఘాలు కలిసి పనిచేసి దీనిని జయప్రదం చేశారు. ఇంకా పెద్దవికూడా ఇలాగే చేయాలని రైతులు ప్రయత్నిస్తున్నారు.

కొండ ప్రాంతాలను ఫలప్రదం చేయాలని కృషిచేసే షెన్సీరైతులకు ఈకొత్తపద్ధతి కొంతసౌకర్యం కల్పించుతోంది. వీరు రిజర్వాయర్లను నిర్మించుతున్నారు. చెరువులను,తూతుబావులను త్రవ్వుతున్నారు. కొండప్రాంతాలకు నీరుపెల్లేట్లు కాలువలు త్రవ్వుతున్నారు. ఈ కాలాలంలో ఇదివరలో దెట్టగా వుండే 180000 హెక్టార్ల భూమికి నీటిపారుదల సౌకర్యం కల్పించారు.

("చైనా టుడే" నుండి)

చంద్రమండల నగర వీధులలో...

మనం చంద్రమండలంలో ఉన్నాము. అది ఇరవయ్యవ శతాబ్దాంతం.

రోదసీ నౌకాశ్రయమైన రాకెట్ నుండి గాలి చొరకుండా బిగింపబడిన ఒక కారు చంద్రమండలనగరంయొక్క ద్వారంవైపుకు బయలుదేరుతున్నది.

చంద్రమండల నగరం అన్నదేమి నాకే మీకు ఆశ్చర్యం కలగుతున్నదా? అదిప్పుడు అస్తిత్వంలో లేదు. కాని నలభై సంవత్సరాల లోపల మానవులు చంద్రమండలంలో ఒక నెలకాలం ఉండే చంద్రమండలపు రాత్రుల సమయంలో నగరానికి నీడను కల్పించడానికి తోడ్పడతాయి. ఈదీర్ఘపు అంతర్గ్రహ ప్రయాణాలకు చంద్రమండలం అనుకూలమైన ఆశ్రయం గాబట్టి రోదసీనౌకల నిర్మాణానికి అక్కడ ఒక పెద్ద యంత్రాగారాన్ని నిర్మించవలసి వుంటుంది. ఇటువంటి యంత్రాగారం క్రీ.శ. 2000 కాటికల్లా మొట్టమొదటి జట్టు రోదసీ నౌకలను తయారుచేయవలదని నమ్మవలుతున్నది.

నగరాన్ని నిర్మిస్తారు. కాబట్టి దానిని గురించి ఇప్పుడెందుకు కలలు కనకూడదు?

బ్రహ్మాండమైన ఒక గాజుకప్పుగల నగరంలో మనకాలు ప్రవేశిస్తున్నది. చంద్రమండలంలో గాలి ఉండదు ఈ కారణంవల్ల ఆ నగరం చంద్రమండలం నిజఖగోళాల్లో ఒకదానిలో గాజు కప్పుతో నిర్మించబడింది ఆ బ్రహ్మాండమైన కప్పు క్రింద కృత్రిమ గాలి ప్రవహిస్తూ వుంటుంది. కప్పును ఉపయోగించిన గాజు ఒక ప్రత్యేకపు రకానికి చెందినది అది వెలుగును నీటి ప్రసరింపచేయడమే కాకుండా సూర్యుని యొక్క ఉష్ణకిరణాలను ఆపుతుంది. ఈ విధంగా కూడగట్టబడిన వేడిని రిఫ్రిజరేటర్లను నడుపడానికీ, ఎయిర్ కండిషనింగ్ చేయడానికీ, గాలిని పరిశుభ్రపరచడానికీ, ఎలక్ట్రిక్ బ్యాటరీలను చార్జిచేయడానికీ వినియోగించవచ్చును.

ఇదంతా యెందువల్ల అవసరమవుతున్నదీ? దానికి జవాబేమిటంటే చంద్రమండలం "స్వయంపోషక" మవుతున్నది. ఉదాహరణకు, భూమండలంనుండి, చంద్రమండలానికి ఒక రాకెట్టును అందజేయాలంటే అది అక్కడికి చేరేటట్టుకి బంగారంతో దానిని చేసినంత ఖర్చవుతుంది అందువల్ల చంద్రమండలంలోనే వివిధ వస్తువుల ఉత్పత్తిని ప్రారంభించడము లాభదాయకంగా ఉంటుంది. అంతేగాక, చంద్రమండలంపైన గురుత్వాకర్షణశక్తి భూమండలంపైన గురుత్వాకర్షణ శక్తికంటే అనేకంతలు తక్కువగా వుంటుంది గాబట్టి మామూలు మల్లంగి మొక్క అత్తిపండు చెట్టంత పెద్దదిగా పెరుగుతుంది. ఉల్లిగడ్డయొక్క ప్రేళ్ళు పది మీటర్ల పొడుగువరకు వ్యాపిస్తాయి.

సౌర, అణుశక్తి కేంద్రాలు చంద్రమండలంమీద అల్యూమినియం ను ఉత్పత్తి చేయడానికీ, గాజును తయారుచేయడానికీ, చంద్రమండలపు ఖనిజాలనుండి గ్రానైట్‌ను నత్రజనిని ఉత్పత్తి చేయడానికీ, దాదాపు భూమండలంమీది మానవులు భూమిని సర్వవిధాలుగా కరకు అణు సూక్ష్మజీవులల్లో నుంచకుండా ఉన్నట్లయితే మనం చంద్రమండలం నగరాన్ని నిర్మించగలమన్న నమ్మకంతో నేను మిత్రుల్ని ఒకసారిలా చంద్రమండల నగర వీధుల్లోంచి తీసుకుపోతాను. సోవియట్ ఖగోళ విజ్ఞాన శాస్త్రజ్ఞులైన మేము శాంతిప్రియ ప్రజలందరివలెనే యుద్ధం ప్రకటించకుండా అవడంలో ఆసక్తిని కలిగి ఉన్నాము. (సోవియట్ భూమినుండి)

ఎస్. ఎ. వర్వారోవ్

(ఖగోళయాన విజ్ఞానశాస్త్ర పరిషత్ అధ్యక్షుడు)

స్వీకారం

భూదానము (వార పత్రిక)
సంపాదకులు:
శ్రీ కె. వి. ఎస్. అప్పారావు,
ప్రకాశకులు:
డా. వెంపటి సూర్యనారాయణ
సంవత్సరం చందా: ఆరురూపాయలు
ప్రతులకు: 'భూదానము' - తెనాలి.

★

నిరీక్ష (నాటిక)
రచయిత:
శ్రీ కప్పగంతుల మురళీకృష్ణ
వెల: 37 నయాపైసలు

★

నే చెప్పానుగా (కథలు)
రచయిత: శ్రీ ఆరుద్ర
వెల: రూపాయి
పై రెండు పుస్తకాలకు, క్వాలిటీ పబ్లిషర్స్ విజయవాడ - 2 అని వ్రాయాలి.

★

పంచాయత్ లాండ్ లార్డిజమ్ పెర్సెస్ పెజెంట్ ఎకానమీ
(ఆంగ్లం)
రచయిత: శ్రీ యస్. జ. రంగా
వెల: 50 నయాపైసలు
ప్రతులకు:
ఇండియన్ పెజెంట్సు ఇన్‌స్టిట్యూట్ న్యూఢిల్లీ- నెంబర్ 1- హైదరాబాద్

పొడిరైస్ ప్రొడక్షన్ అండ్ పొటాష్ ఫెర్టిలైజర్స్ ఇన్ జపాన్
(ఆంగ్లం)
రచయిత:
డాక్టర్ డబ్ల్యు. రెమీ
ప్రతులకు: పొటాష్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ అలాటన్‌కోర్ట్, జస్ట్ షెడ్ టి రాకారోడ్, బొంబాయి 1.

మినరల్ వెల్త్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
(ఆంగ్లం)
ఆంధ్రప్రదేశ్ ప్రజాసంబంధ సమాచార కార్యాలయం - హైద్రాబాద్

★

శ్రీ సంగీత సరస్వతీ త్యాగరాజ పరిక్షేమ మండలి-తెనాలివారి ద్వాదశ వార్షికముల మహోత్సవ సంచిక.

విశాలాంధ్ర

విప్లవ సమిధ

"కొలకలూరి"

త్రుమ హక్కులు భగ్నమయ్యాయి
తమ ఆస్తిపాస్తులు దొంగలు దోచుకున్నారు
తమ దైనందిన జీవితంలో పరాయివాడు పెత్తనం
చెలాయిస్తున్నాడు

తమ స్వంతభావాలను సహకారం సరఫరా చేస్తున్నాడు
టన్నులకొద్దీ విజ్ఞానాన్ని బుర్రల్లోకి ఎగుమతి చేస్తా
నంటున్నాడు.

'ఇదంతా మా కిష్టంలేదు
మాతిండీ, బట్టా, నీడా విషయం మేం చూచుకోగలం'
ఐక్యజనాళి మూగవోయిన బొంగురు గొంతుకలు
ఒక్కసారిగా కదిలించి, స్వర్గదేవాలయ శిఖరాగ్రంలోని
గంటలాగా, భూనభోంతరాళాలు ప్రతిధ్వనించేలాగా
దశదిశలూ మార్మ్రోగేలాగా అరిచారు

— విప్లవం

హక్కు పేరెత్తితే అన్యాయం పేరిట జైలుప్రాప్తి
అది అధర్మమంటే అజ్ఞాతక్రమమని కనిపిస్తే
గొంతుమీది కత్తి తప్పించుకుంటే ద్వీపాంతరం
కుటిలరాజనీతి, అనీతిని పెదవికదిపితే అజ్ఞాతవాసం
'ఇదంతా మోసం'
లక్షలకొద్దీ బాధామయ కంఠరక్త నాళోద్గమ
ధ్వని తరంగాలు పరిసరప్రకృతి వికృతి వలయంలో
పదేపదే వినిపిస్తూ వ్యాపించాయి

— తిరుగుబాటు

ఆకాశంలోకి పెరిగిపోయిన ఫ్యాక్టరీ పొగగొట్టాల
నీడలో, అది విడచిన పొగలాంటి కూలీలు,
కొండ చరియల్లో, గగన పాతాళాలమధ్య
అడ్డమైన చాకిరీచేసే అమాయకులైన పనివాళ్ళు,
అగ్నిని మండించి, పెంచి, ఇనుం కరిగించి—
చెమటోడ్చి పనిచేయు కష్టజీవితాల మూగజీవాలూ,
కర్షకులూ, కార్మికులూ, పని, గని, పనివారూ, అంతా —
'విశ్రాంతి కావాలి, వేతనం పెంచాలి'
నీరసించిన కోటికోట్ల గొంతుకలు కదిలించి
మాన్పడిన బొగ్గులాంటి శరీరంలో ఉత్తేజం పోసి
ధర్మధ్వజం, సత్యహస్తాన ధరించి
ముందుకు, మునుముందుకు వేగంగా సాగారు

— సమ్మె.

'స్వాతంత్ర్యం మా జన్మహక్కు'
ఐక్య ప్రజాళి కంఠాలు మ్రోగాయి
ప్రభుత్వపు పోలీసుల లాఠీలు సాగాయి
ఒకే మాటతో ఒకేబాటలో ప్రజావాహిని కదిలింది
పాలకుల మదఫిరంగులు పాలితులపైన మ్రోగాయి
కాల్పులు, కారాగారాలు, ఉరికొయ్యలు, శవాలు

— హర్తాళ్.

ఒకనాడు రాక్షస కర్మల సమాజంలో
పెత్తందారుల, భూస్వాముల, ప్రభువుల, వినోదంకోసం,
పొట్టేళ్ళ పందెంలాగా మానవుల సంఘర్షణ
కాళ్ళకు కత్తులతో కోళ్ళలాగా తన్నుకోటాలు
కండలు రాలడం రక్తం ప్రవహించటం
ప్రేగులు జీరాడటం, తనువు జర్జరితం కావటం
తలపగిలిపోవటం కాళ్ళు వేరుకావటం
చేతులు తెగిపోవటం, చర్మం చిట్లి పోవటం
పోతూ, పోతూ, వుండే ప్రాణాలు
ప్రాణం పోలేదు ఇంకా గుండెల్లోనేవుంది
'తనూ' నాటి సమాజానికి ఎదురు తిరిగాడు
అది విప్లవంకాదు
అది తిరుగుబాటు కాదు
అది సమ్మెకూడా కాదు
అది హర్తాళ్ అసలేకాదు
అయితే అన్నిటికి మూలమదే
అది మానవుని సహజమైనకోర్కె
ప్రకృతి సిద్ధమైన కనీసమైన వాంఛ
'నేను జీవించాలి నేను జీవించాలి'
అదే అతని కోర్కె, వాంఛ, అదే అతనూ కోరుకొన్నాడు.
అంతే అరక్షణంలో అంతాఅయి పోయింది.

స్కెచ్: ఏదినిజం?

జి. రామకృష్ణ

అది బెజవాడ రైల్వేస్టేషను. జనం ఎప్పుడూ అక్కడ క్రిక్కిరిసే వుంటారు. మద్రాసుపోయే పూరీ పాసింజరు వచ్చేటయిదుయింది. ప్రయాణీకులు, కూలీలు హడావుడి పడుతున్నారు.

నా దగ్గర సామానేమీలేదు. ఒక చిన్న చేతిసంచీతప్ప. తెనాలివరకే నా ప్రయాణం. ఎక్కడెక్కినా కూర్చునో నుంచునో కాసేపట్లో దిగిపోవచ్చుకదా అని నేనేమీ అంత హడావుడిపడటంలేదు.

బండివచ్చి ప్లాటుఫారం మీద ఆగింది. ఎదురుగుండా వున్న పెట్టెల్లోకి జనం తోసుకుంటూ ఎక్కుతున్నారు. కిటికీలోంచి కూలీలు సామానులు లోపలకు పెట్టుతున్నారు. దిగే వాళ్ళు దిగటానికి వీలులేక యాతన పడుతున్నారు.

నాకు దగ్గరగా వున్న ఒకపెట్టెలో ఎక్కానను ఒక ప్రక్కన బల్లఖాళీగా వున్నట్టు కన్పడింది. దాని దగ్గరకు పోతే దానిమీద ప్రక్కపరచివుంది. దానిమీద ఒకాయన కూర్చుని సిగరెట్టు కాలుస్తున్నాడు. మనిషికొంచెండాబు సరిగా వున్నాడు. బల్లమీద పళ్ళగంపా దిట్టంగా పరచి వున్నాయి. అందుకని ప్రయాణీకుల లెవరూ ధైర్యం చేసి దానిమీద కూర్చోలేదు. అయినా సామాన్లు లోపలకు తెచ్చుకునే హడావుడిలో వున్నారు. పైగా ఆపెట్టెలోకి ఎక్కువకుండి ఎక్కడలేదు. ప్రక్క పెట్టెల్లోకి ఎక్కాడు పెద్దవిగా వుండటంవల్ల.

జాగా వుండనేవుంది, నుంచుని పోవటం ఎందుకనుకున్నా. బల్లమీదాయన ఎవరివంకా చూడటంలేదు. కానీ అవసరంకాబట్టి నేనే ఆయన్ని పలకరించా. 'ఇయ్యబేసి ప్రక్కకొంచెం యీ చీపురుచుట్టే కూర్చుంటాను -దగ్గర్లోనే దిగిపోతాను. తెనాలి వరకే' అని ఆయన్ని అడిగాను ప్రాధేయపూర్వకంగా.

ఆయన కాసేపటికి మిరిమిరిచూశాడు. నిజమే, నేను అడుగుకు అడుగు కనిపించేవుడను నన్నటివాణ్ణి కావటం ఒకటి, ఏటాటోపం లేకపోవటం రెండోది. సిగరెట్టుదమ్ము గట్టిగాలాగి ఆపేసి బయటకు గిరాటేశాడు. 'ఈ ప్రక్కనున్న స్టేషనికదయ్యా! ఇంతలోనే ప్రక్క ముడవకుంటావ్! మద్రాసు పోవాలి నేను. ముడిదేందుకు పిల్లేయి ప్రక్క పెట్టె నీ ఖాళీ!' అన్నాడు చిరాకుగా

న్యాయంగా మాట్లాడబలసివస్తే ఆయనతో పోట్లాట పెట్టుకోవటం సులభమే. జబర్దస్తీ చేసైనా ఆ సీటు ఆక్రమించుకోవటం తప్పులేదు కాని ఇష్టపడ్డా ఫలితం వుండదు ఆయనతో రభసలోకి దిగి స్థిమితపడే వుగా తెనాలి రానేవస్తుంది. పోతే మా పేచీ మాత్రం శిరస్థాయిగా వుంటుంది. అదీకాకుండా అలాంటి పేచీలంటే యిష్టంలేనివాణ్ణి. రైలు ప్రయాణాలు చేసి చేసి ప్రయాణీకుల తత్త్వం బాగా తెలుసుకున్నవాణ్ణి. అందుచేత పోట్లాట తప్పనుకున్నా.

కానీ, ఒకదానికిమాత్రం నేను బాధపడ్డాను. ఆయన అంత అధికారంతో బుకాయించినందుకు నేను కుక్కిన పేనుమాదిరివూరుకోవటమే నా అని మనసులోవుంది. బల్లంతా ఆయన గుత్తకు తీసుకున్నట్టు కూర్చున్నాడు. ఒకపాతం శేర్వటంచుంచిదనుకున్నా. అది ఎలా కుదురుతుందా అని ఆలోచిస్తున్నా.

సరే కానిమ్మని సంచిని పైన బల్లమీద పెట్టి తలుపు దగ్గరకు వచ్చాను.

బయట ఎక్కడిగో ప్రయాణీకుల సందడి యింకా తగ్గలేదు.

కూలీలు నెత్తిన పెట్టెలు, బెడ్డింగులు పెట్లుకుని గబగబా నడుస్తున్నారు. వాళ్ళవెనక ప్రయాణీకులు కంగారుగా పెట్టెల్లోకితోంగిచూస్తున్నారు ఖాళీల కోసం.

నా స్నేహితులు ఇద్దరు ఇటురాక తంచూశాను. వాళ్ళిద్దరూ మద్రాసులో

(మిగతా 4వ పేజీలో)

కథానిక

జీవిత గమనాలు

మూలం : ఓ. హెన్రీ అనుసరణ : "శోభ్రత్రి"

శాంతిశాసనుడైన న్యాయాధికారి బెనజాబిడఫ్ ఆ ఫీసు వరండాలో వాకిటి ప్రక్కగా కూర్చొని సిగరెట్టు త్రాగుతూ అనిర్వచనీయమైన ఆనందాన్ని అనుభవిస్తున్నాడు. అది సాయం సమయం. పడీ తగ్గిన సూర్యకిరణాలు ఇండ్లమీద పడి అనేక విధమైన వింత కాంతిని ప్రజ్వలింపజేస్తున్నయ్. ఒక కోడిపెట్ట యజమాని ఇంటి గోడదూకి రోడ్డుమీద కన్న కోరంగా అరుచుకుంటూ గొలబేయ సాగింది.

ఆ రోడ్డుమీద కిర్రు కిర్రు మ్రోతలతో బండ్లు అటూ ఇటూ తిరుగుతున్నాయి. ఆ బండ్లమూలకంగా కొంత దుమ్ము పైకెగిరి మనుష్యుల ముఖాలకు కొద్దిగా 'లోటింగ్' ఇచ్చి గాలిలో ఒలిసిపోతున్నది. అట్లే సమయంలో ఒక ఎద్దుబండి రాన్సీ బిల్బరో దంపతులను మోసుకుంటూ వచ్చి బెనజాబిడఫ్ ఇంటి ముందు ఆగింది. వెంటనే ఆ దంపతులు బండి దిగారు. రాన్సీ బిల్బరో నల్లగా ఛార్జాపు ఆకుగుల పొడుగుంటాడు. ఆతని భార్యగూడ అంత మరీ సలపు కాకపోయినప్పటికీ పకనిడకపించుకోదు. వారి మొఖాలు ఎన్నో కష్టాలను ధైర్యంతో ఎదుర్కొన్న వాటి వలె ఉన్నాయి.

అలవాటు ప్రకారం చెప్పులు తొడుక్కొని లేచి ప్రక్కకు పోయి నిలబడ్డాడు వారు లోపలికెళ్ళటం దుష్ట దారి యిస్తూ.

"మాకు విడాకులు ఇప్పించాలి!" అన్నదా స్త్రీ కన్నగా.

ఆ మాటలు నూతినుండి వెలువడ్డట్టివలె ఉన్నయి. ఆమె ఆ మాటలను రాన్సీ బిల్బరో వైపుచూస్తూ అంది, తన మాటల వలన ఆతని మొఖంలో ఏదైనా భావాలు ఉద్భవించాయో లేవో తెలుసుకోవాలనే తలంపుతో.

"విడాకులు" తిరిగి స్పష్టీకరించాడామాటను న్యాయాధికారైన బెనజాబిడ్జఫ్‌కు రాన్సీబిల్బరో. "ఇదంతా జీవితాలు ఒడ్డి బాటున నడుచుకోలేవు మా జీవితేతిహ్యాలు సమాంతర రేఖలు లాంటివి. ఆ రెండు రేఖలు కలుసుకోవటం మరేది ఎత్తక్కట్టమో, మా యిద్దరికీగూడ ఒకరి భావాల నొక్కరు అర్థంచేసుకోవటం అంత కష్టం. ఇటువంటి జీవితం ఎడిపే కన్నా ఏకొండలోయలో పోయి ముక్కుమూసుకు కూర్చున్నా ఫలం దక్కుతుంది" అతను తన నిర్ణయాన్ని నిశ్చయం పరచుకున్నాడని, దాన్నికి మార్చుండబోదని గ్రహించాడు బెనజాబిడఫ్.

"అవును! మీ రా విషయాన్ని గ్రహించేశా పొద్దున్న లేచినప్పటి నుండీ నాతో కీచులాడుతూ. సంసారంలో మీకెంత కష్టంగా ఉందో నాకూ అంతే! అది గ్రహించిన నాకే....."

"నిజమే! అది గ్రహించబట్టే మన జీవితాలు సుఖమయమవుతాయి. కాలం ఎటువంటి కష్టాలు లేకుండా ఎడిపిపోతుంది. అవును, రోజులు మారాయ్! భార్య లక్షణం భర్త చెప్పుచేతుల్లో నడుచుకోవటమే. కాని ఇదెక్కడి ధర్మం? ఇప్పుడు భర్తలే భార్య చెప్పుచేతుల్లో నడుచుకోవలసి వస్తున్నది!"

"అబ్బ! స్త్రీజాతి ఎప్పుడూ పురుషులకు సేవ చేయుటలేనింకేమి? వారికి స్వతంత్రమంటూ లేదా? వారు మగవారి చేతుల్లో కీలుబొమ్మలేగా? వారికి ఎల్లప్పుడూ సేవకులేగా? స్త్రీజాతికి ముక్తంటూ లేదా? ధర్మశాస్త్రాలు ..... ధర్మశాస్త్రాలు! ఈ ధర్మశాస్త్రాలే మా స్త్రీజాతి కంతటికీ తీరని లోటును సమకూర్చుతున్నాయి....." కోపమా ముఖంతో కాదెగట్టిన దీపంలా తిట్టసాగుకుంది.

శాంతిప్రియుడైన న్యాయాధికారి బెనజాబిడఫ్ తన విధులను నిర్వర్తించటం మొదలుపెట్టాడు. వచ్చిన వారిని కుర్చీలల్లో కూర్చోమన్నాడు న్యాయ చట్టాల పుస్తకమును తెరచి, విషయాన్ని క్రమపద్ధతిని చూచాడు కళ్ళజోడు సర్దుకుంటూ.

"న్యాయనిర్ణయ చట్టాలు ఈవిషయంమీద ఏమంత ప్రత్యేకతలేదు. మనుష్యత్వాన్ని నిరూపించే చట్టాన్ని తీసుకుని ఆలోచిస్తే, అట్లా అవసరమని నిరూపించేటుంటే విడాకు లివ్వవచ్చు మేము విడాకులు కావాలనేవారికి విడాకుల పత్రాన్ని పంపుతాము ఇరువురూ సుప్రీంకోర్టువారి తీర్పుమీద ఆధారపడి ఉంటుంది మిగతాదంతా....."

"మనం మా మామయ్యగారింటికి వెళదాం. ఈ రాత్రికి అక్కడుండవచ్చు" నిశ్చయ పరిచాడు రాన్సీ బిల్బరో. బండిలో ఎక్కి ఒక మూలగా కూర్చున్నాడు అతను. అరియాలా బిల్బరో గూడ బండి ఎక్కి ఇంకో మూలగా కూర్చుంది. బండివాని అడ్డ అనుకి సాహసిస్తూ ఎర్రఎర్రని బండ చక్రాలను కదిలించింది.

బెనజాబిడఫ్ మామూలుగా సిగరెట్టు కాలిగించి ఆలోచనలో పడిపోయాడు పొద్దుగూకిపోయే సమయానికి వారి పత్రికి వచ్చి చేతిలో పడింది. బాగా పొద్దుగుంకే వంతి వరకు దానిని చదివి లోపలికి నడిచాడు. వెంటనే దీపం వెలిగించి చంద్రోదయం వరకు తిరిగి చదవాడా పత్రికను. అది పూర్తిచేసి భోజనానికి బయల్దేరాడు ఇంటికి అక్కడినుండి. దోవలో అతను పెద్ద పెద్ద పొదలు జాటూలి, అవి దాటుతున్న మనుషులలో ఒక నల్లని మానవాకారం చుట్టుక్కున వెనజాబిడఫ్ ఎదుట్నుండి వచ్చి గుండెలకు పిస్టలు గుర్రిపెట్టి నిలబడింది. ఆ ఆకారం టోపీని బాగా ముందుకు పెట్టుకుంది. మొఖమంతా నల్లని గుడ్డతో కప్పబడుతుంది.

"నాకు డబ్బు కావాలి! వెంటనే ఇచ్చేసేయ్ మాట్లాడకుండా. ఊఁ... జేబులోది బయటపెట్టు" నిర్భయంగా, అధికారయుతంగా పలికింది ఆకారం.

"నాదగ్గర పిస్టలు దాగున్నయి" తన జేబునుండి బయటకుతీసి అన్నాడు బెనజాబిడఫ్.

"ఇటుతీసుకురా... పిస్టలుముందు గొట్టంలో చుట్టుచుట్టి పెట్టు" హుకుం జారీ అయింది.

వణికే చేతులతో, కలవరపడే గుండెను గట్టిగా పట్టుకొని, తడబడే శ్రమతో కదిలించుకుంటూ విడాకుల పత్రాలను అంగీకరించాడు. ఇటువంటి భంగపాటిల్లకుండా ఉండేటందుకుగాను భగవంతుడు గనోయుము చేయుగాక! ఈ పత్రము శాంతిశాసనుడు, న్యాయాధికారియైన బెనజాబిడఫ్, ఈ రాత్రిను, పరిపాలకుల తరఫున ఇవ్వడమైనది."

♦ ♦ ♦

న్యాయాధికారి ఆ విడాకుల పత్రాన్ని రాన్సీబిల్బరో కివ్వబోతున్న సమయంలో అరియాలా బిల్బరో ఇవ్వకుండావారించింది. దానితో అద్దరూ ఆశ్చర్యంగా ఆమె వంక చూడసాగారు. ఏదో అకస్మాత్తుగా ఆమె హృదయంలో ఆవహించింది.

"ఏదండీ! ఆ కాగితాన్ని వారికివ్వబోకండి. ఇంకా నిర్ణయించుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయి. అందులో ముఖ్యంగా మందుగా మాక్కులను గురించి తెలుసుకోవాలి. కాయా శేష జీవితాన్ని ఎడిపేటందుకుగాను నాకు కొంత డబ్బు కావాలి. అందుకని వారు నాకు మనువర్తి ఇవ్వాలి. నేను హోగ్ బాక్ కొండలలో ఉన్న నా అన్న ఎడ్ వద్దకు వెళ్లుతాను. కనుక నా ఖర్చులకు మనువర్తి ఇప్పిస్తారని తలుస్తాను" అరియాలా బిల్బరో అన్నది దృఢమైన కంఠస్వరంతో.

ఈ మాటతో మూఢనమ్మకాలైపోయాడు రాన్సీబిల్బరో. ఇంతకుముందు ఈ విషయం ఎత్తితే ఎత్తలేదు అరియాలా బిల్బరో. అటువంటిది ఇప్పుడు ...తను డబ్బెక్కడినుండి తేవాలి? ఆడవాళ్ళు ఎటువంటి అన్యాయానికైనా ఒడిగడతారు!

ఈ డబ్బు విషయం న్యాయాధికారి నిర్ణయంపై ఆధారపడివుంటుంది. ఈ మనువర్తి డబ్బు విషయంలో పట్టాలల్లో ఏదీరాయలేదు అధికారులు హోగ్ బాక్ కొండలకు వెళ్ళనుకున్నా అక్కడ మీతో శేష జీవితం ఎడపాలన్నా చాలా డబ్బు కావాలి!

"అరియాలాబిల్బరోగారూ! మీకు మనువర్తి కింద ఎంత కావాలో న్యాయంగా అడగండి" అధికారి స్వరంతో అడిగాడు బెనజాబిడఫ్.

"నా ఉద్దేశ్యంలో నాకక్కడికి, వెళ్ళటానికి ఖర్చులకుగాను విడాకాలన్లు టిటీగా చాలుతయి. చాలవరకు మా అన్నయ్యగూడ సహాయం చేస్తాడని కోండి" అంది కళ్లు పైకెగరేస్తూ అరియాలాబిల్బరో

"ఇకేమంత అన్యాయంగా లేదండి!" అన్నాడు బెనజాబిడఫ్

"నాదగ్గర ఇప్పుడులేదు ఉన్నదంతా నీకే ఇచ్చేశాగా!" పట్టాగుస్తూ అన్నాడు రాన్సీబిల్బరో.

"కేకపోకే..." గొణిగాడు న్యాయాధికారి తన కళ్ళజోడుపంకతేకంగా చూచుకుంటూ.

"రేపటివరకు వ్యవధి ఇవ్వండి ... ఈలోగా ఏదోటి చేస్తాను. మనుష్యత్వి డబ్బులేదు-గిబ్బులేదు" అన్నాడు రాన్సీబిల్బరో.

"వరేకానీ అనండి. మీరేదో తేల్చుకుంటేతప్ప నేనీ కాగితాలు ఇవ్వనని అంటూ కాగితాలను డ్రాయర్లో దాచి శాంతి బెనజాబిడఫ్.

"మనం మా మామయ్యగారింటికి వెళదాం. ఈ రాత్రికి అక్కడుండవచ్చు" నిశ్చయ పరిచాడు రాన్సీ బిల్బరో. బండిలో ఎక్కి ఒక మూలగా కూర్చున్నాడు అతను. అరియాలా బిల్బరో గూడ బండి ఎక్కి ఇంకో మూలగా కూర్చుంది. బండివాని అడ్డ అనుకి సాహసిస్తూ ఎర్రఎర్రని బండ చక్రాలను కదిలించింది.

బెనజాబిడఫ్ మామూలుగా సిగరెట్టు కాలిగించి ఆలోచనలో పడిపోయాడు పొద్దుగూకిపోయే సమయానికి వారి పత్రికి వచ్చి చేతిలో పడింది. బాగా పొద్దుగుంకే వంతి వరకు దానిని చదివి లోపలికి నడిచాడు. వెంటనే దీపం వెలిగించి చంద్రోదయం వరకు తిరిగి చదవాడా పత్రికను. అది పూర్తిచేసి భోజనానికి బయల్దేరాడు ఇంటికి అక్కడినుండి. దోవలో అతను పెద్ద పెద్ద పొదలు జాటూలి, అవి దాటుతున్న మనుషులలో ఒక నల్లని మానవాకారం చుట్టుక్కున బెనజాబిడఫ్ ఎదుట్నుండి వచ్చి గుండెలకు పిస్టలు గుర్రిపెట్టి నిలబడింది. ఆ ఆకారం టోపీని బాగా ముందుకు పెట్టుకుంది. మొఖమంతా నల్లని గుడ్డతో కప్పబడుతుంది.

"నాకు డబ్బు కావాలి! వెంటనే ఇచ్చేసేయ్ మాట్లాడకుండా. ఊఁ... జేబులోది బయటపెట్టు" నిర్భయంగా, అధికారయుతంగా పలికింది ఆకారం.

"నాదగ్గర పిస్టలు దాగున్నయి" తన జేబునుండి బయటకుతీసి అన్నాడు బెనజాబిడఫ్.

"ఇటుతీసుకురా... పిస్టలుముందు గొట్టంలో చుట్టుచుట్టి పెట్టు" హుకుం జారీ అయింది.

వణికే చేతులతో, కలవరపడే గుండెను గట్టిగా పట్టుకొని, తడబడే శ్రమతో కదిలించుకుంటూ విడాకుల పత్రాలను అంగీకరించాడు. ఇటువంటి భంగపాటిల్లకుండా ఉండేటందుకుగాను భగవంతుడు గనోయుము చేయుగాక! ఈ పత్రము శాంతిశాసనుడు, న్యాయాధికారియైన బెనజాబిడఫ్, ఈ రాత్రిను, పరిపాలకుల తరఫున ఇవ్వడమైనది."

♦ ♦ ♦

న్యాయాధికారి ఆ విడాకుల పత్రాన్ని రాన్సీబిల్బరో కివ్వబోతున్న సమయంలో అరియాలా బిల్బరో ఇవ్వకుండావారించింది. దానితో అద్దరూ ఆశ్చర్యంగా ఆమె వంక చూడసాగారు. ఏదో అకస్మాత్తుగా ఆమె హృదయంలో ఆవహించింది.

"ఏదండీ! ఆ కాగితాన్ని వారికివ్వబోకండి. ఇంకా నిర్ణయించుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయి. అందులో ముఖ్యంగా మందుగా మాక్కులను గురించి తెలుసుకోవాలి. కాయా శేష జీవితాన్ని ఎడిపేటందుకుగాను నాకు కొంత డబ్బు కావాలి. అందుకని వారు నాకు మనువర్తి ఇవ్వాలి. నేను హోగ్ బాక్ కొండలలో ఉన్న నా అన్న ఎడ్ వద్దకు వెళ్లుతాను. కనుక నా ఖర్చులకు మనువర్తి ఇప్పిస్తారని తలుస్తాను" అరియాలా బిల్బరో అన్నది దృఢమైన కంఠస్వరంతో.

ఈ మాటతో మూఢనమ్మకాలైపోయాడు రాన్సీబిల్బరో. ఇంతకుముందు ఈ విషయం ఎత్తితే ఎత్తలేదు అరియాలా బిల్బరో. అటువంటిది ఇప్పుడు ...తను డబ్బెక్కడినుండి తేవాలి? ఆడవాళ్ళు ఎటువంటి అన్యాయానికైనా ఒడిగడతారు!

ఈ డబ్బు విషయం న్యాయాధికారి నిర్ణయంపై ఆధారపడివుంటుంది. ఈ మనువర్తి డబ్బు విషయంలో పట్టాలల్లో ఏదీరాయలేదు అధికారులు హోగ్ బాక్ కొండలకు వెళ్ళనుకున్నా అక్కడ మీతో శేష జీవితం ఎడపాలన్నా చాలా డబ్బు కావాలి!

"అరియాలాబిల్బరోగారూ! మీకు మనువర్తి కింద ఎంత కావాలో న్యాయంగా అడగండి" అధికారి స్వరంతో అడిగాడు బెనజాబిడఫ్.

"నా ఉద్దేశ్యంలో నాకక్కడికి, వెళ్ళటానికిఖర్చులకుగాను విడాకాలన్లు టిటీగా చాలుతయి. చాలవరకు మా అన్నయ్యగూడ సహాయం చేస్తాడని కోండి" అంది కళ్లు పైకెగరేస్తూ అరియాలాబిల్బరో

"ఇకేమంత అన్యాయంగా లేదండి!" అన్నాడు బెనజాబిడఫ్

"నాదగ్గర ఇప్పుడులేదు ఉన్నదంతా నీకే ఇచ్చేశాగా!" పట్టాగుస్తూ అన్నాడు రాన్సీబిల్బరో.

"కేకపోకే..." గొణిగాడు న్యాయాధికారి తన కళ్ళజోడుపంకతేకంగా చూచుకుంటూ.

"రేపటివరకు వ్యవధి ఇవ్వండి ... ఈలోగా ఏదోటి చేస్తాను. మనుష్యత్వి డబ్బులేదు-గిబ్బులేదు" అన్నాడు రాన్సీబిల్బరో.

"వరేకానీ అనండి. మీరేదో తేల్చుకుంటేతప్ప నేనీ కాగితాలు ఇవ్వనని అంటూ కాగితాలను డ్రాయర్లో దాచి శాంతి